ఈనాడు
epaper.eenadu.net



# అమ్మచాటు బిడ్డలు కాదు.. విజ్ఞాన వీచికలు

## నేడు అంతర్జాతీయ బాలికల దినోత్సవం

ఒకప్పుడు బాలికలకు చదువెందుకు అన్నారు. . ఇప్పుడు వారు ఎదిగితేనే దేశం బాగుపడుతుందని చెబుతున్నారు. విద్యారంగంలోనే కాదు వైజ్ఞానిక అంశాల్లోనూ అద్భుతంగా రాణిస్తున్నారు. అందుబాటులోకి వచ్చిన డిజిటలైజేషన్, అనువర్తన పరికరాలు, అనుకూల అంతర్జాల సేవలతో తమ కలలను నెరవేర్చుకుంటున్నారు. సెలవులు, కొవిడ్ లాక్‌డౌన్ సమయాన్ని అంతర్జాలంలో లభించే కొత్త విద్యావిషయాలను నేర్చుకోవడానికి మక్కువ చూపారు. విభిన్న అంశాలపై పట్టుసాధించి తల్లిదండ్రులు, పాఠశాలలకు పేరు తెస్తున్నారు. మంగళవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని అంతర్జాలం ద్వారా విభిన్న రంగాల్లో రాణిస్తున్న బాలికలపై ప్రత్యేకం కథనం

-న్యూస్‌టుడే, శివనగర్

## రోబోలను తయారు చేస్తూ..



వరంగల్ నగరం వేణురావు కాలనీకి చెందిన అక్షద అమిరిశెట్టి డీపీఎస్ స్కూల్‌లో పదో తరగతి చదువుతోంది. అంతర్జాలం ద్వారా రోబోల తయారీపై అవగాహన పెంచుకొని ఎంజీఎం ఆసుపత్రి ఎదురుగా ఉన్న క్రియేటివ్ రోబోటిక్స్‌లో మూడేళ్లుగా శిక్షణ తీసుకుంటోంది. వందల కొలది రోబోలను తయారు చేస్తూ ఐదు అంచెల్లో రాణించింది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అనేక పోటీల్లో పాల్గొని విజయం సాధించింది. 'పంట పొలాల్లో పురుగుల మందులు చల్లేలా రోబోలను తయారు చేయాలని ఉంది. తల్లిదండ్రులు, గురువుల ప్రోత్సాహంతో భవిష్యత్తులో రోబోటిక్ ఇంజినీర్ కావాలన్నదే నా లక్ష్యం.' అని తెలిపింది.